తెలుగు దినపత్రిక
ప్రభాత
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 61
పేజీలు : 4
వెల : 4
మల్కాజిగిరి
మంగళవారం, 12-09-2023

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్‌లో
నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....
విలేకర్లు కావలెను
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com
9391 544 889 call me



# తెలంగాణలో సెప్టెంబర్ 17 హీట్

సెప్టెంబరు 17న జాతీయ సమైక్యతా దినోత్సవం

**తెలంగాణ రాజకీయాల్లో సెప్టెంబర్ 17 సెగ రాజుకుంది.** అధికార, ప్రతిపక్షాలన్నీ.. బహిరంగ సభలు నిర్వహించాలని నిర్ణయించాయి. బీజేపీ హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో సభ నిర్వహిస్తోంది. ఇందుకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షాని ముఖ్య అతిథిగా తీసుకురావాలని యోచిస్తోంది. ఇక, **కాంగ్రెస్ పార్టీ తెలంగాణ స్వాతంత్ర్య దినోత్సవం** పేరుతో వేడుకలు నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ నెల 16, 17 తేదీల్లో హైదరాబాద్ వేదికగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్న ఆ పార్టీ.. **సోనియాగాంధీ నేతృత్వంలో తుక్కుగూడలో ఈ నెల 17న భారీ బహిరంగ సభకు ప్లాన్ చేసింది.** ఇప్పుడు బీఆర్ఎస్ కూడా.. జాతీయ సమైక్యతా దినోత్సవం పేరుతో కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించింది. మూడు పార్టీల పోటాపోటీ సభలతో... **సెప్టెంబర్ 17న.. ఏం జరగబోతోందన్న టెన్షన్ రాజకీయ వర్గాల్లో నెలకొంది.**

# మోడీతో సౌదీ యువరాజు భేటీ



**జయభేరి, న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11**

ప్రధాని నరేంద్ర మోదీ సౌదీ యువరాజు మహమ్మద్ బిల్ సల్మాన్‌తో భేటీ అయ్యారు. ఢిల్లీలోని హైదరాబాద్ హౌజ్‌లో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు. G20 సదస్సు ముగిసిన మరుసటి రోజే ఈ సమావేశం జరగటం ప్రాధాన్యత సంతరించుకుంది. భారత్‌కి మూడు రోజుల పర్యటనకు వచ్చిన మహమ్మద్ బిల్ సల్మాన్...Strategic Partnership Council సమావేశంలోనూ పాల్గొననున్నారు. సల్మాన్‌కి ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఘన స్వాగతం పలికారు. G20 సదస్సులో IndiaMiddle EastEurope Economic Corridorపై చర్చ జరిగింది. చైనాకు దీటుగా ఈ కారిడార్‌ని

మిగతా 2 లో

# ప్రజల్లోకి భువనేశ్వరి.. బ్రాహ్మణి !



**జయభేరి, విజయవాడ, సెప్టెంబర్ 11**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు ఊహించనంతగా మారిపోతున్నాయి. సాధారణంగా ప్రతిపక్ష నేతల అరెస్టులు, వారిపై కక్ష సాధిస్తున్నారని ప్రజలు అనుకునే వ్యవహారాలను ఎన్నికలకు ఏడాది ముంద ప్రభుత్వాలు చేయవు. తప్పని సరిగా అరెస్టులు లాంటివి చేయాల్సి వచ్చినా.. వారిపై ఉన్న అభియోగాలు, ఆధారాలు అన్నింటినీ ప్రజల్లోకి పెట్టి వీలైనంతగా చర్చ పెట్టి అప్పుడు అరెస్ట్ చేస్తారు. వేధిస్తున్నట్లుగా అరెస్ట్ చేస్తే మొదటికే మోసం వస్తుంది. ఇప్పుడు టీడీపీ.. తమకు అలాంటి అవకాశం వచ్చినట్లుగా నిర్ణయానికి వచ్చామని ఇక ఉపయోగించుకోవాలని రంగంలోకి దిగాలని నిర్ణయించుకున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ప్రజల్లోకి నారా భువనేశ్వరి, బ్రాహ్మణిలు వెళ్లే అవకాశాలు ఉన్నాయని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రం కోసం, ప్రజల కోసం కష్టపడుతున్న చంద్రబాబు, లోకేష్‌లపై వేధింపులకు పాల్పడుతున్నారని.. తప్పుడు కేసులో వేధిస్తున్నారని న్యాయం మీరే చెప్పాలని వారు ప్రజల వద్దకు వెళ్లే ఆలోచన చేస్తున్నట్లుగా చెబుతున్నారు. ఈ అంశంపై పార్టీ పెద్దల్లో ఇప్పటికే ఓ కార్యాచరణ సిద్ధమయిందని చెబుతున్నారు. నారా లోకేష్ పైనా సీఐడీ చీఫ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అందుకే.. వెంటనే.. విరుగుడుగా.. భువనేశ్వరి, బ్రాహ్మణిలు తెలుగుదేశం పార్టీ తరపున రంగంలోకి దిగుతారని.. లోకేష్ ఆపేసిన దగ్గర్నుంచి పాదయాత్ర చేయడమో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించడమో చేస్తారన్న వాదన వినిపిస్తోంది. అదే ప్రభుత్వంపై వ్యతిరేకత ఉండి.. ఇక ప్రతిపక్ష నేతలపై వేధింపులు అంటూ వారి కుటుంబసభ్యులు రోడ్డెక్కితే.. వచ్చే సానుభూతి వెల్లువ ఊహించడం కష్టమనే అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా మహిళల్లో సానుభూతి పవనాలు వీస్తే ఫలితాలు పూర్తి స్థాయిలో ఏకపక్షమవుతాయన్న అంచనాలు ఉన్నాయి. చర్చకు పెట్టే అంశాలపై టీడీపీ దృష్టి పెట్టే అవకాశం ఉంది. రాజకీయ అధికారం ఎవరికైనా ప్రజలు ఇచ్చేదే. కక్ష సాధింపు రాజకీయాలు ఎప్పుడూ ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నికల ఎజెండా కాలేదు. తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ఉండేది. ఇప్పుడు ఏపీలో ఆ తరహా రాజకీయాలు వచ్చాయి.

# జీ20 ఖర్చు 4100 కోట్లు




**జయభేరి, న్యూఢిల్లీ, సెప్టెబర్ 11**

జీ_20 సమావేశాలకు 30 మంది దేశాధినేతలతో పాటు 14 మంది అంతర్జాతీయ సంస్థల అధినేతలు హాజరయ్యారు...గ్రాండ్ సక్సెస్ అయింది. భారత్ మండపాన్ని నిర్మించింది. మురికివాడలను తొలగించింది. ఎక్కడికక్కడ భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసింది. భారతీయ సనాతన ధర్మాన్ని ప్రతిబింబించేలాగా చిత్రాలు రూపొందించింది. భారీ విగ్రహాలను ఏర్పాటు చేసింది. ఇక అతిథుల కోసం ప్రత్యేక విడిది గృహాలను కేటాయించింది. వారికి బస, భోజనాలు ఒక రేంజ్ లో ఏర్పాటు చేసింది. శనివారం మొదలైన సభలు

మిగతా 2 లో

# సైబర్ ఉచ్చులో చిక్కుకుంటే వెంటనే 1930కి కాల్ చేయాలి

## సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ స్టీఫెన్ రవీంద్ర ఆధ్వర్యంలో వినూత్న రీతిలో ప్రచారం




**జయభేరి, హైదరాబాద్ సెప్టెంబర్ 11**

సైబర్ నేరాలు ..ఈ పదం ప్రస్తుతం ప్రజలకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి, డబ్బులు కాజేస్తున్నారు. ప్రజలే కాకుండా.. పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు కూడా ఇప్పటికే సైబర్ ఉచ్చులో చిక్కుకున్న సందర్భాలూ ఉన్నాయి. అయితే, ఈ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తెలంగాణ పోలీసులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ మేరకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిత్యం పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సైబర్ ఉచ్చులో చిక్కుకున్న వెంటనే 1930కి కాల్ చేయాలని సూచిస్తున్నారు. ఇందులో భాగంగానే సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ స్టీఫెన్ రవీంద్ర ఆధ్వర్యంలో 1930ని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లేందుకు పోలీసులు తాజాగా వినూత్న రీతిలో ప్రచారం చేపడుతున్నారు. రూ.500 నోటును పోలిఉన్న ఓ బ్రోచర్‌ను ప్రత్యేకంగా రూపొందించారు. ఆ బ్రోచర్ అచ్చం వ్యాలెట్‌లానే ఉంటుంది. దాన్ని చూడగానే అందులో రూ.500 నోటు ఉన్నట్లు బయటకు కనిపిస్తుంది. ఆ వ్యాలెట్‌ను రోడ్డుపై, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, బస్ స్టేషన్లు, మార్కెట్స్ వంటి రద్దీ

మిగతా 2 లో



# లిక్కర్ స్కాంలో మళ్లీ దూకుడు

**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 11**

ఢిల్లీ లిక్కర్ స్కాం రాజకీయంగా ఎంతో ప్రాధాన్యమున్న కేసు. ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా ఇప్పటికీ జైల్లో ఉన్నారు. అయితే కొంత కాలంగా ఈ కేసులో దర్యాప్తు సంస్థల దూకుడు తగ్గింది. అప్రూవర్లుగా మారుతామన్న వారందరి విజ్ఞప్తులు ఆమోదిస్తోంది. ముఖ్యంగా సౌత్ లాబీకి చెందిన ఎక్కువ మంది నిందితులు క్షమాభిక్ష పిటిషన్లు దాఖలు చేశారు. దర్యాప్తు సంస్థలు కూడా సానుకూలత తెలిపాయి. తాజాగా లిక్కర్ కేసులో పేరున్నా ఇప్పటి వరకూ ఒక్క సారి కూడా విచారణకు హాజరు కాని వైఎస్ఆర్‌సీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి అప్రూవర్ అయ్యారు. గుంభనంగా సాగిన ఈ వ్యవహారంలో ఈడీ కీలక చర్యలు తీసుకోబోతందన్న ప్రచారం ఢిల్లీలో గుప్పుమంటోంది. గత వారం రోజులుగా ఈడీ అధికారులు ఢిల్లీ లిక్కర్ సాకంలో కీలక వ్యక్తుల్ని ప్రశ్నిస్తున్నారు. ఎమ్మెల్సీ కవిత వద్ద గతంలో ఆడిటర్ గా పని చేసిన బుచ్చిబాబును రెండు రోజుల

మిగతా 2 లో

# కేసీఆర్ మీద పోటీకి ఈటెల జమున సై



**జయభేరి, హైదరాబాద్**

గజ్వేల్ బీజేపీ టికెట్ కోసం ఈటెల రాజేందర్ సతీమణి ఈటెల జమున దరఖాస్తు చేసుకున్నారు. అక్కడ సీఎం కేసీఆర్ పోటీ చేయనున్నారన్నది తెలిసిందే. తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థుల కోసం దరఖాస్తులు ర్థస్తులు ఆహ్వానించగా ఆదివారం తో గడువు ముగిసింది. మొత్తం 6,003 దరఖాస్తులు రాగా చివరిరోజు 2,780 దరఖాస్తులు వచ్చాయి. అయితే ఎంపీలు బండి సంజయ్, ధర్మపురి అరవింద్, కిషన్ రెడ్డి, సోయం బాపు రావు, డీకే అరుణ, లక్ష్మణ్ దరఖాస్తు చేసుకోలేదు. మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి మహబూబ్ నగర్ నుండి దరఖాస్తు చేయగా హుజూరాబాద్ నుండి ఈటెల రాజేందర్, గజ్వేల్ నుండి ఆయన సతీమణి ఈటెల జమున దరఖాస్తు చేసుకున్నారు.

ప్రభాత జయభేరి
jayabheridaily.com




రాజ్యసభ ఎంపీ కేశవ రావు ని మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

**- జయభేరి, కాప్రా**

# నిత్యం ఇక్కడ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలి..!

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను అవసరమైన మౌళిక సదుపాయల కల్పన పై మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమీషనర్ ఇస్లావత్ నమ్య, MRO హసీన, R&B AE గోపి కృష్ణ, HMWS&SB GM శ్రీనివాస్ రెడ్డి కలిసి పరిశీలించారు. తెలంగాణ ప్రభుత్వం పేదల సొంటింటి కలను నిజం చేయాలనే సంకల్పంతో నగర పరిధిలో నిర్మాణం పూర్తి చేసుకొని ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఇప్పటికే లబ్ధిదారులకు పట్టాలు అందజేసిన నేపథ్యంలో లబ్ధిదారులు గృహ ప్రవేషాలు చేపడుతున్నందున ప్రతి ఇంటికి తప్పనిసరిగా క్రమ సంఖ్యలు వేయాలని తెలిపారు. గృహాలకు అవసరమైన విద్యుత్ సరఫరా కొరకు నూతన ట్రాన్సఫారం ఏర్పాటు చేయవలసిందిగా విద్యుత్ అధికారులకు సూచించారు.
క్రమం తప్పకుండ ప్రతి ఇంటికి మంచి నీటి సరఫరా అందించే విధంగా అవసరమైన చర్యలు చేపట్టవలసిందిగా HMWS అధికారులకు కోరారు. నిత్యం ఇక్కడ పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా పారిశుధ్య నిర్వహణకు అవసరమైన ప్రత్యేక చర్యలు చేపట్టవలసిందిగా శానిటేషన్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో HMWS&SB DGM నిర్మల, మేనేజర్ రమ్య,ఎలక్ట్రికల్ AE శ్యామ్ సుందర్ రెడ్డి,AE బిక్షపతి, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.





హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి ని మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.

**- జయభేరి, కాప్రా**



## డివిజన్లోని ప్రజలకు 5లక్షల ఉచిత ఇన్సూరెన్స్

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు, బీఆర్ఎస్ నాయకులు మాస శేఖర్ నేతృత్వంలో చిల్కానగర్ డివిజన్లోని పలు ప్రాంతాల్లో 5లక్షల ఉచిత ఇన్సూరెన్స్ ఎన్రోల్మెంట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, బాలు యాదవ్, కట్ట వీరారెడ్డి, అవినాష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వాసికి ఐకాన్ అఫ్ ది ఇయర్ జాతీయ పురస్కారం

**జయభేరి, బాపట్ల :**

గోవా మాజీ ముఖ్యమంత్రి చేతులు మీదగా శ్రీ తులసి ట్రస్ట్ "మురళీకృష్ణ"కు పురస్కారం. సమాజ సేవ ధ్యేయంగా పని చేస్తున్న స్వచ్ఛంద సంస్థగా పేరు గాంచిన "శ్రీ తులసి" ఎడ్యుకేషనల్ గైడెన్స్ అండ్ ట్రస్ట్ కు అరుదైన జాతీయ పురస్కారం దక్కింది. ఎమినెన్స్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో గోవా లో జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో దేశ నలుమూలల నుండి పలు రాష్ట్రాలకు చెందిన స్వచ్ఛంద సేవా సంస్థలకు జాతీయ పురస్కారాలు అందించారు. కోవిడ్ సమయం లోనే కాక వివిధ సందర్భాలలో స్వచ్ఛంద సంస్థల ద్వారా సమాజానికి సేవ చేసిన ప్రముఖులకు, ట్రస్టు నిర్వాహకులకు వివిధ పురస్కారాలతో సత్కరించారు. ఇందులో భాగంగా ఆంధ్రరాష్ట్రం నుండి బాపట్ల జిల్లా వాసి పర్చూరు మండలానికి చెందిన శ్రీ తులసి ఎడ్యుకేషనల్ గైడెన్స్ అండ్ ట్రస్ట్ చైర్మన్ కర్పూరపు మురళీకృష్ణ కు 2023 సంవత్సరానికి గాను "ఐకాన్ అఫ్ ది ఇయర్ " పేరిట అవార్డును బహుకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన గోవా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దిగంబర్ కామత్, యూరో ఏషియన్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సెలర్ సెబాస్టియన్, సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హర్యానా సభ్యులు ప్రొఫెసర్ కోహాడ్ చేతులు మీదగా మురళీకృష్ణ కు జాతీయ పురస్కారాన్ని అందజేశారు. సమాజ సేవ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఎంతో మంది విద్యార్థులకు విద్య అందించడంలో విశేష కృషి చేసి సమాజ సేవ చేసే వారిన మరింత ప్రోత్సహించడం కోసం అవార్డులు ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. తమ జిల్లా వాసికి జాతీయ పురస్కారం రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. జాతీయ పురస్కారం రావడం తనపై మరింత బాధ్యత పెంచిందని రాబోయే రోజుల్లో అందరి సహకారంతో ట్రస్ట్ సేవలను మరింత విస్తృతం చేస్తామని తనకు అవార్డు రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ట్రస్ట్ చైర్మన్ మురళీకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.





రామంతపూర్ డివిజన్ KCR నగర్ కి చెందిన నరేశ్ నూతన గృహ ప్రవేశానికి హాజరైన ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో BRS రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు, మధుసుధన్ రెడ్డి, సంపత్ రావు, సూరం శంకర్, జహంగీర్, చాందు పాషా, పవన్, ఆనంద్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

**- జయభేరి, ఉప్పల్**

## సన్ రైజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేషెంట్ కు ఆర్థిక సహాయం



**జయభేరి, ఘట్ కేసర్ :**

ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎన్ ఎఫ్ సి నగర్ లోని సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండు కిడ్నీలు పాడైన డయాలసిస్ రోగికి రూ.10 వేల నగదు ను ఆర్థిక సహాయంగా ఆదివారం అందజేశారు. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించే పేద కుటుంబానికి చెందిన గోరుకంటి విజయలక్ష్మికి రెండు కిడ్నీలు పాడవడంతో వారంలో రెండుసార్లు డయాలసిస్ చేసుకుంటూ ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నందున ట్రస్ట్ తరపున ఆర్థిక సహాయం అందించినట్లు ట్రస్ట్ కార్యదర్శి సుందర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, ఐలయ్య, దేవేందర్, సత్యం, బంగారు బాబు, శ్రీకాంత్, అనిల్ సింగ్, జంపాల రమేష్, ఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిలకానగర్ డివిజన్ లో ఘనంగా బచ్చుబరాస్ పండగ

**జయభేరి, ఉప్పల్ :**

మార్వాడి మహిళా మండల్ సమాజ్ ఆధ్వర్యంలో చిల్కానగర్ డివిజన్ సాయిరాం నగర్ కాలనీ కమ్యూనిటీహాల్ లోబచ్చుబారస్పండుగఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిలకనగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొని శ్రీకృష్ణజన్మాష్టమి నుంచి ఆరవరోజైనా బచ్చుబరస్ పండుగ సందర్భంగా మార్వాడి మహిళా సమాజం తో కలసి గోమాతను పూజించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మాట్లాడుతూ...
మార్వాడి సమాజం మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళలు అందరూ కలిసికట్టు బచ్చుబరస్ కార్యక్రమాన్ని నిర్వహించడం మహిళల ఐక్యతకు చిహ్నం అని అన్నారు. ఈ సందర్భంగా వారందరికీ బచ్చుబారస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, బన్సిలాల్, రామచందర్, గణపతి లాల్, సురేష్ చంద్, మనిక్చంద్, సమాజ్ మార్వాడి మహిళా సంఘం సభ్యులు శ్రీమతి సంతోష్ దేవి, తారాదేవి, రుక్మాదేవి, రేఖాదేవి, ఇంద్రాదేవి, మునిదేవి, కుమావత్ తదితరులు పాల్గొన్నారు.







## శ్రీ సాయి అర్చన డెవలపర్స్ కార్యాలయాన్ని ఏర్పాటు

**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 7 వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ పక్కీర్. హరినాథ్ రెడ్డి బోడుప్పల్ లోని హుడా లక్ష్మీ నగర్ కాలనీ లో శ్రీ సాయి అర్చన డెవలపర్స్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన BMC కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, 17 వ డివిజన్ కార్పొరేటర్ పోగుల నర్సింహా రెడ్డి. వ్యాపారం లో అభివృద్ధి పథంలో ముందుకు వెళ్ళాలని కోరుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బిబ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్, సింగిరెడ్డి రాజు రెడ్డి, విశ్వం గుప్తా, BMC యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆసర్ల బీరప్ప, ఆంజనేయ నగర్ ప్రెసిడెంట్ పని కిషోర్ రెడ్డి, భానుప్రకష్, రమేష్, మల్లికార్జున్ రెడ్డి, వెంకటయ్య,సుధాకర్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, రాఘవరెడ్డి, హుడా లక్ష్మి నగర్ కాలనీ అధ్యక్షులు అమర్ లింగారెడ్డి, రాంరెడ్డి, ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మీ సమస్యలు తీర్చడం నా భాధ్యత

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు లక్ష్మా రెడ్డి



**జయభేరి, ఉప్పల్ :**

గృహప్రవేశ ఆహ్వాన కార్యక్రమం లో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు లక్ష్మా రెడ్డి.
రామంతాపూర్ డివిజన్ కెసిఆర్ నగర్ లో HMWSSB మేనేజర్ కిషన్ గృహప్రవేశం లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు లక్ష్మా రెడ్డి, గంధం నాగేశ్వరావు పాల్గోన్నారు. తెలంగాణ టూర్స్ అండ్ ట్రావెల్స్ ఓనర్ అసోసియేషన్.. ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశం లో బస్ ఆపరేటర్లకు ఉన్నటువంటి సమస్యల మీద చర్చించడం జరిగింది.
ట్రాఫిక్ సమస్యలు, ఇతర సమస్యల మీద చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రావెల్స్ యూనియన్ నాయకులు, ఆపరేటర్ లు, బిఆర్ఎస్ నాయకులు మధుసూధన్ రెడ్డి, సురం శంకర్, నరసింహ రెడ్డి, జహాంగీర్, చాంద్ పాషా, బొసాని పవన్, ప్రశాంత్, ఆనంద్, సురేష్ తదితరులు పాల్గోన్నారు.



## నిర్మాణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**జయభేరి, ఘట్ కేసర్ :**

మేడ్చల్ నియోజకవర్గం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని 2, 3, 4, 15 & 17 వార్డులలో దాదాపు 1కోటి 17లక్షల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టనున్న అభివృద్ధి పనులను (సీసీ రోడ్డు లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్) శంకుస్థాపన కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు, కో అప్షన్ సభ్యులు, మున్సిపాలిటీ BRS పార్టీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## అభివృద్ధి చూసి ఇతర పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలోకి

**జయభేరి, ఘట్ కేసర్ :**

మన ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్న రాష్ట్ర అభివృద్ధిని చూసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకలకు, మేడ్చల్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఇతర పార్టీ నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో జరిగిన భారీ బిఆర్ఎస్ పార్టీ చేరికల కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడకి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు రవీంద్రనాథ్, సంతోష్, కళ్యాణ్ రాం, సదానందం,వర ప్రసాద్, అఖిల్ గౌడ్, కార్యకర్తలు 50మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వీరందరికీ కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి గులాబీ కండువ వేసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యా నాయక్, కౌన్సిలర్లు, కో అప్షన్ సభ్యులు, నాయకులు, బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పుష్ప-2 వరల్డ్ వైడ్ గా విడుదల

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా జీనియస్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన పుష్ప ది రైజ్.. ఎంతటి సంచలన విజయం సాధించిందో ప్రత్యేకంగా గుర్తు చేయాల్సిన అవసరం లేదు. 2021 బిగ్గెస్ట్ కమర్షియల్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది పుష్ప. అల్లు అర్జున్ కెరీర్ లోనే అతిపెద్ద విజయంగా నిలవడంతోపాటు.. తనకు జాతీయస్థాయి అవార్డు తెచ్చి పెట్టిన చిత్రంగా పుష్ప నిలిచింది. దీంతో దీనికి సీక్వెల్ గా తెరకెక్కుతోన్న పుష్ప ద రూల్ చిత్రం పై భారీ అంచనాలు పెరిగాయి. ఎప్పుడెప్పుడు ఈ సినిమా విడుదలవుతుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రేక్షకులకు చిత్ర యూనిట్ గుడ్ న్యూస్ అందించింది. సోమవారం పుష్ప 2 విడుదల తేదీని ప్రకటించారు. 2024 ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. ఇప్పటికే విడుదలైన వేర్ ఇస్ పుష్ప వీడియో సినిమాపై అంచనాలు పెంచింది. నటీనటులు: అల్లు అర్జున్, రష్మిక మందన్న, ఫహాద్ ఫాజిల్, ధనుంజయ్, సునీల్, అనసూయ భరద్వాజ్ తదితరులు



# సంయుక్తా మీనన్ బర్త్ డే స్పెషల్

టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం స్వయంభు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదల చేసిన ఫస్ట్ లుక్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ చిత్రంలో మలయాళ భామ సంయుక్తామీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోందని తెలిసిందే. ఈ బ్యూటీ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు. నిఖిల్ తన కోస్టార్‌ను విష్ చేస్తూ.. మా హీరోయిన్ సంయుక్తామీనన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు.. సుఖ సంతోషాలతో ఆయురోగ్యాలతో ఉండాలని, ఈ ఏడాది మరెన్నో బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకోవాలని ఆశిస్తున్నట్టు ట్వీట్ చేశాడు నిఖిల్. స్వయంభు చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నాడు. గతేడాది భీమ్లానాయక్‌తో సూపర్ హిట్ అందుకున్న సంయుక్తా మీనన్ ఈ ఏడాది విరూపాక్షతో మంచి సక్సెస్ ఖాతాలో వేసుకుంది. స్వయంభు నిఖిల్ కెరీర్‌లో అత్యంత భారీ బడ్జెట్ తో వస్తోంది.

స్వయంభు చిత్రాన్ని ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీకి మనోజ్ పరమహంస సినిమాటోగ్రాఫర్. స్వయంభు చిత్రానికి కేజీఎఫ్ ఫేం రవి బస్రూర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. స్వయంభులో నిఖిల్ యుద్ధ వీరుడిగా ఇదివరకెన్నడూ కనిపించని సర్‌ప్రైజింగ్ లుక్‌లో మెరువబోతున్నాడు.




## పాలిక్ దర్శకత్వంలో పీరియాడిక్ చిత్రం

కొత్త నీరు, కొత్త తీరు సినీ పరిశ్రమకు ఎంతో అవసరం. ఎప్పటి కప్పుడు న్యూ టాలెంట్ ను వెలికితీస్తూ ఎంతో మంది నటీనటలకు, సాంకేతిక నిపుణులకు అవకాశాలు కల్పిస్తూ తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న టాలెంటెడ్ డైరక్టర్ పాలిక్. తాజాగా తన దర్శకత్వంలో బియస్ ఆర్ కె క్రియేషన్స్, రావుల రమేష్ క్రియేషన్స్, పాలిక్ స్టూడియోస్ సంయుక్తంగా ప్రొడక్షన్ నెం 2 చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భోగి సుధాకర్, రావుల రమేష్ నిర్మాతలు. ఈ చిత్రం ఫిలింనగర్ దైవ సన్నిధానంలో పూజా కార్యక్రమాలు జరుపుకుంది. ఈ సందర్భంగా విచ్చేసిన ముఖ్య అతిథులు ప్రముఖ నిర్మాత దామోదర్ ప్రసాద్ ముహూర్తపు న్నివేశానికి క్లాప్ ఇచ్చారు. తెలుగు ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్న కుమార్ కెమెరా స్విచాన్ చేశారు. తుమ్మలపల్లి రామసత్యనారాయణ స్క్రిప్ట్ అంద చేయగా దర్శకుడు, నటుడు గూడ రామకృష్ణ గౌరవ దర్శకత్వం వహించారు. నిర్మాత రావుల రమేష్ మాట్లాడుతూ... ``ఇప్పటికే పాలిక్ దర్శకత్వంలో `రౌద్ర రూపాయ నమః` చిత్రం నిర్మించాను. అక్టోబర్ నెలలో రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నాం. ఇక ఆయన దర్శకత్వంలోనే ప్రొడక్షన్ నెం 2 చిత్రం ప్రారంభించాము. ఆరు పాటలు, నాలుగు ఫైట్స్ ఉంటాయి. మిత్రుడు సుధాకర్ తో కలిసి ఈ చిత్రాన్నినిర్మిస్తున్నా`` అన్నారు. దర్శకుడు పాలిక్ మాట్లాడుతూ.... ``నిర్మాతే నాకు దేవుడు. కరోన సమయంలో ఎలాంటి అవకాశాలు లేని సమయంలో రావుల రమేష్ నాతో `రౌద్ర రూపాయ నమః` సినిమా నిర్మించారు. ఇది రెండో సినిమా. నా మీద, నా కథ మీద నమ్మకంతో అవకాశం కల్పించారు. ఇది 1960, 1980 మధ్య తెలంగాణలో జరిగిన యథార్థ కథకు ఆధారంగా తెరకెక్కించే పీరియాడిక్ మూవీ ఇది. లవ్, సస్పెన్స్, థ్రిల్లర్ అంశాలుంటాయి. జాన్ భూషణ్ అద్భుతమైన ఆరు పాటలు అందించారు. ఇందులో జీవా అద్భుతుమైన పాత్ర చేస్తున్నారు. అలాగే బాహుబలి ప్రభాకర్ దొర పాత్రలో నటిస్తున్నారు. నాలుగు షెడ్యూల్స్ లో సినిమా షూటింగ్ పూర్తి చేస్తాం. ఈ నెలలో మూడు పాటలు పిక్చరైజ్ చేసి..అలాగే వచ్చె నెలలో సెకండ్ షెడ్యూల్ ప్రారంభిస్తాం`` అన్నారు.



## సారీ.. ఆ సిరీస్ చేయలేనంటున్న మెగా కోడలు..

మెగా కోడలు అనేది చాలా బరువైన బాధ్యత. ఏం చేసినా అభిమానులను దృష్టిలో పెట్టుకొని చేయాలి. ఇంతకు ముందులా ఉంటే కుదరదు. లావణ్యాత్రిపాఠి ఈ విషయంలో ప్రస్తుతం ఆచితూచి అడుగులేస్తున్నారు. వరుణ్‌తేజ్, లావణ్యల నిశ్చితార్థం ఇటీవల జరిగిన విషయం తెలిసిందే. ఈ కారణంగా ఆమె సినిమాలు కూడా తగ్గించుకున్నారు. ప్రస్తుతం తమిళ్‌లో ఓ సినిమా మినహా ఆమె చేతిలో సినిమాల్లేవు. అయితే కొన్ని నెలల క్రితం కథ నచ్చటంతో ఆమె ఓ వెబ్ సిరీస్‌కి ఓకే చెప్పారు. 'స్కైలాబ్' అనే సినిమాకు దర్శకత్వం వహించిన విశ్వక్ ఖండేరావ్ దర్శకుడు. కథ రీత్యా ఇందులో కథానాయిక పాత్ర కాస్తంత బోల్డ్‌గా ఉంటుందని తెలిసింది. పైగా ఇంటిమేట్ సన్నివేశాల్లో కూడా నటించాల్సి ఉంటుందట. అందుకే ఆ వెబ్‌సిరీస్ దర్శక, నిర్మాతలను పిలిపించి మరొక హీరోయిన్‌ని చూసుకోమని చెప్పేశారట లావణ్య. నిశ్చితార్థం అయిన తర్వాత ఇక నేను కొణిదలవారి కోడల్ని. ఇలాంటి కథల్లో నటించడం సబబు కాదని వారికి చెప్పి పంపించేశారట. ఈ విషయం తెలిసిన వారంతా లావణ్య నిర్ణయాన్ని అభినందిస్తున్నారు.




## విక్రాంత్ స్పార్క్ నుంచి ఫస్ట్ సింగిల్

విక్రాంత్ హీరోగా నటిస్తోన్న చిత్రం స్పార్క్. మెహరీన్ కౌర్ ఫిర్జాదా. రుక్సార్ ధిల్లాన్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. అరవింద్ కుమార్ రవివర్మ ఈ చిత్రంతో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నాడు. ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ అందించారు. విక్రాంత్, రుక్సాన్ ధిల్లాన్ కాంబినేషన్‌లో రాబోతున్న ఈ సాంగ్‌ను సెప్టెంబర్ 13న లాంఛ్ చేయనున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ సాంగ్ లుక్ విడుదల చేశారు. అనంత్ శ్రీరామ్ రాసిన ఈ మెలోడీ సాంగ్‌ను అనంత్ శ్రీరామ్ రాయగా.. సిద్ శ్రీరామ్ పాడాడు. ఖుషి చిత్రానికి సూపర్ హిట్ ఆల్బమ్ అందించిన మలయాళ కంపోజర్ హేశమ్ అబ్దుల్ వహబ్ స్పార్క్‌కు సంగీతం అందిస్తున్నాడు. మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేసేలా పాట ఉండబోతున్నట్టు తాజా లుక్‌తో తెలిసిపోతుంది. యాక్షన్ థ్రిల్లర్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో నాజర్, వెన్నెల కిశోర్, షాయాజీ షిండే, సుహాసినీ మణిరత్నం, శ్రీకాంత్, కిరణ్ అయ్యంగార్, అన్నపూర్ణమ్మ ఇతర నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. స్పార్క్‌లో గురు సోమసుందరం విలన్‌గా నటిస్తున్నాడు. ఈ చిత్రానికి డైరెక్టర్ అరవింద్ కుమార్ రవివర్మ సినిమాటోగ్రాఫర్‌గా కూడా పనిచేస్తుండటం విశేషం. స్పార్క్ డెఫ్ ఫ్రాగ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తెరకెక్కుతోంది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com